# Andhra Jyothi

## జలవనరుల శాఖలో రేపు సర్టిఫికెట్ వెరిఫికేషన్

హైదరాబాద్, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): భూగర్భ జల వనరుల శాఖలోని మూడు రకాల కేటగిరీ ఉద్యోగాల భర్తీకి సంబంధించి 32 మంది అభ్యర్థులకు ఈ నెల 24న సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. టెక్నికల్ అసిస్టెంట్ జియోఫిజిక్స్, టెక్నికల్ అసిస్టెంట్ హైడ్రో జియాలజీ, టెక్నికల్ అసిస్టెంట్ హైడ్రాలజీ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ పార్వతీ సుబ్రమణ్యన్ పేర్కొన్నారు.